ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 10.11.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు బీహార్ శాసన సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ కూ , 7 రాష్ట్రాల్లో ఎనిమిది శాసన సభా నియోజకవర్గాలలో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు, ఎల్లుండి భూటాన్ లో పర్యటిస్తారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు అంగోలా పార్లమెంట్ ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.
4. ఈజిప్ట్ లోని కైరో లో జరుగుతున్న ISSF షూటింగ్ ప్రపంచ చాంపియన్ షిప్స్ లో మన దేశానికి చెందిన అనీష్ భన్వాల పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టోల్ పోటీలో వెండి పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించారు.

**BIHAR-POLLS**

రేపు బీహార్ శాసన సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ కూ , 7 రాష్ట్రాల్లో ఎనిమిది శాసన సభా నియోజకవర్గాలలో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. 20 జిల్లాల్లోని 122 నియోజకవర్గాల్లో రేపు రెండో విడత పోలింగ్ జరగనుంది. 136 మంది మహిళలతో సహా 1302 మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని మూడు కోట్ల 70 లక్షల మంది ఓటర్లు తేలుస్తారూ. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది ఏడు నియోజకవర్గాల్లో భద్రతా కారణాలవల్ల సాయంత్రం ఐదు గంటలకే పోలింగ్ ముగిస్తారు. బీహార్లో మొదటి విడత పోలింగ్ ఈనెల ఆరో తేదీన జరిగింది రికార్డ్ స్థాయిలో 65% మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు రెండు విడతలకు కలిపి ఈనెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

బీహార్ లో రెండో విడత శాసనసభ ఎన్నికలకు ప్రచారం నిన్న సాయంత్రం ముగిసింది. నిన్న శాసనసభ ఎన్నికల ప్రచారానికి చివరి గడువు కావడంతో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఎన్డీఏ మహాగట్ బంధన్ కూటములకు చెందిన నాయకులు వివిధ శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీలు రోడ్డు షోలు నిర్వహించారు. బిజెపి తరఫున సీనియర్ నాయకులు కేంద్ర మంత్రులు అమిత్ షా రాజ్నాథ్ సింగ్ శివరాజ్ సింగ్ చౌహన్ ఎన్నికల సభల్లో ప్రసంగించగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ కిషన్ గంజ్ పూర్ణియాలో తమకూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.

**NSD**

**BY-ELECTIONS:**

ఏడు రాష్ట్రాల్లో ఉన్న ఎనిమిది శాసనసభ నియోజకవర్గాల్లో ఉపి ఎన్నికలకు కూడా రేపు పోలింగ్ జరుగుతుంది. బీహార్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తో పాటు నవంబర్ 14వ తేదీన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా చేపడతారు.

**NSD**

**PM-BHUTAN VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపటి నుంచి రెండు రోజుల పాటు భూటాన్ లో పర్యటిస్తారు. తన పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి భూటాన్ రాజు జిగుమే కేసర్ నామ్గేల్ వాంగ్ చుక్ తో కలిసి 1,200 మెగావాట్ల punat sangchu జల విద్యుత్ ప్రాజెక్టు రెండో విడతను ప్రారంభిస్తారు . భారత్, భూటాన్ దేశాలు , సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి పరిచాయి. భూటాన్ నాలుగవ రాజు జిగ్మే సింగే వాంగ్చుక్ 70వ జన్మదిన వేడుకలకు కూడా ప్రధానమంత్రి హాజరవుతారు. ప్రధానమంత్రి షేరింగ్ tobgayతో ఆయన సమావేశం జరుపుతారు. Thimpu లో గౌతమ బుద్ధుడి పవిత్ర అవశేషాలతో జరిగే భౌగోళిక శాంతి ప్రార్థనల ఉత్సవాల్లో కూడా మోదీ పాల్గొంటారు . ప్రధానమంత్రి పర్యటన వల్ల ఇరుపక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పటిష్టపరిచేందుకు, విస్తరించేందుకు గల అవకాశాల గురించి చర్చిస్తారని, ప్రాంతీయ అంతర్జాతీయ అంశాల చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. అంతకుముందు ప్రధానమంత్రి భూటాన్ చేరుకున్న గౌతమ బుద్ధుడి పవిత్ర

అవశేషాలకు ప్రజలు ఘన స్వాగతం పలకడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . శాంతి , కరుణ , సామరస్యాలకు బుద్ధుడి అవశేషాలు సంకేతమని ఆయన ప్రవచించిన విషయాలు భారత్ , భూటాన్ల మధ్య ఉమ్మడి ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రాతిపది కాని మోదీ ఒక సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**EVE PM-DEHRADUN:**

ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ రజతోత్సవాలలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిన్న డెహ్రాడూన్ లో పాల్గొన్నారు. 8 వేల 140 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. మంచినీరు, సేద్యపు నీరు, సాంకేతిక విద్య, ఇంధన పట్టణ అభివృద్ధి వంటి రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి . ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రధానమంత్రి 28 వేల మంది రైతుల ఖాతాల్లోకి 62 కోట్ల రూపాయలను నేరుగా బదిలీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ... ఉత్తరాఖండ్ ప్రజల చిరకాల పోరాటం కారణంగా రాష్ట్రవతరణ జరిగిందని చెప్పారు.

బైట్ ... ప్రధానమంత్రి

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉత్తరఖండ్లో అభివృద్ధి శిఖరాలను అధిరోహించేలా తోడ్పడుతోందని మోడీ చెప్పారు.

**NSD**

**REV.-PRESIDENT-ANGOLA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంగోల పార్లమెంట్ ఉద్దేశించి ఈరోజు లువాండలోని జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తారు. అంగోలాలో భారతీయ సంతతికి చెందిన వారితో కూడా ఆమె సమావేశం అవుతారు. అంగోలాలో దాదాపు 8 వేల మంది భారతీయ సంతతికి చెందినవారు ఉండగా వారిలో ప్రధానంగా వ్యాపారవేత్తలు, వృత్తిని నిపునులు, భారత యజమానుల సంస్థల్లో పని చేసే కార్మికులు ఉన్నారు. దాదాపు 200 భారతీయ కంపెనీలు ఆతిథ్యం వ్యవసాయం ప్లాస్టిక్ లోహాలు, ఔషధ వజ్ర వ్యాపారాలు వాహన రంగాల్లో పనిచేస్తున్నాయి.

నిన్న రాష్ట్రపతి రాజధాని లువాండలో అంగోల అధ్యక్షుడి లోవ్ లౌరెంకో తో చర్చలు జరిపారు. ఇద్దరు నాయకులు రెండు దేశాల మధ్య ఉన్న బహుళ రంగ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే విషయమై చర్చలు జరిపారు.

బైట్ ... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రెండు దేశాల ఉమ్మడి ప్రాధాన్యతలను ప్రతిఫలించే విధంగా సహకారాన్ని మరింత విస్తరించాలని రాష్ట్రపతి చెప్పారు. అంగోలా స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వేడుకలకి హాజరయిన అనంతరం అనంతరం తన పర్యటనలో రెండో భాగంలో Botswana కి వెడతారు. భారత రాష్ట్రపతి ఈ రెండు ఆఫ్రికా దేశాలని సందర్శించడం ఇదే మొదటిసారి.

**NSD**

**SHIVRAJ - ODIDSHA VISIT:**

కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఒడిశా సందర్శిస్తారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సంబంధించి అనేక కీలక కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. రాష్ట్రంలో పోషక భద్రత పెంచేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు ఈ పథకం తోడ్పడుతుంది. చిరుధాన్యాల దినోత్సవ సందర్భంగా జరిగే ఒక సదస్సుకు కూడా వ్యవసాయ మంత్రి హాజరవుతారు . చిరుధాన్యాల ఉత్పత్తి ప్రాసెసింగ్ వినియోగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఆయన వివరిస్తారు.

**NSD**

**ASSAM---ANTI-POLIGAMY-BILL**

అస్సాంలో బహు భార్యత్వ నిషేధ బిల్లు 2025ను అస్సాం క్యాబినెట్ ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా 6 షెడ్యూల్డ్ ప్రాంతాల మినహా ఇతర ప్రాంతాల్లో బహుళ వివాహాల సంప్రదాయాన్ని నిర్మూలించి చట్ట వ్యతిరేకం చేసేందుకు ఈ బిల్లు తోడ్పడుతుంది. సజీవంగా భార్య ఉన్న వ్యక్తులు చట్టపరంగా వేరుపడకపోయినా లేదా విడాకుల ఆదేశాల ద్వారా మొదటి వివాహ రద్దు కాని పక్షంలో మళ్లీ వివాహం చేసుకోకుండా ఈ బిల్లు నిషేధం అమల్లోకి తీసుకువచ్చింది.

బహుభార్యత్వం కారణంగా ప్రభావితమైన మహిళలకు న్యాయం చేకూర్చేందుకు, పరిహారం చెల్లించేందుకు బిల్లు వీలు కల్పిస్తుంది.

NSD

**REV. PMO - SCRAP REVENUE:**

గత నెల వ్యర్థ పదార్థాల అమ్మకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం 8 వందల కోట్ల రూపాయలు గడిచిందని ప్రధానమంత్రి కార్యాలయం తెలియజేసింది. ఎందుకు సంబంధించి వార్తాపత్రికలో ప్రచురితమైన ఒక వ్యాసాలు ప్రభుత్వం గత నెల నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాల ద్వారా వ్యర్థ పదార్థాల అమ్మకం ద్వారా ప్రభుత్వం చెప్పుకోదగ్గ మొత్తాన్ని గడిచిందని పేర్కొంది. 2021లో వార్షిక పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి చెత్త అమ్మకం ద్వారా ప్రభుత్వ దాదాపు 4 వేల 100 కోట్ల రూపాయలు గడిచింది.

**NSD**

**IMD**

మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్, జార్ఖండ్లో రానున్న మూడు రోజుల్లో తీవ్రమైన చలి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. ఈరోజు తూర్పు రాజస్థాన్లో కూడా చలి పెరుగుతుంది . రానున్న రెండు నుంచి మూడు రోజుల్లో ఈశాన్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ మేరకు తగ్గుతాయి.

**NSD**

## ISSF

ఈజిప్ట్ లోని కైరో లో జరుగుతున్న ISSF షూటింగ్ ప్రపంచ చాంపియన్ షిప్స్ లో మన దేశానికి చెందిన అనిష్ భన్వాల్ పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టోల్ పోటీలో వెండి పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించారు. ఒలింపిక్ స్థాయి పోటీల్లో ప్రపంచ చాంపియన్ షిప్ లో పతకం గెలుచుకున్న తొలి భారతీయుడిగా అనిష్ ఘనత సాధించారు.

**NSD**

## BIHAR POLLS

All arrangements have been put in place for second and final phase of assembly elections in Bihar. 122 constituencies spread over 20 districts will go to polls in this phase tomorrow. More than 3 crore 70 lakh voters will decide the fate of one thousand 302 candidates including 136 women. The voting will begin at 7 am

and will conclude at 6 in the evening, except for 7 constituencies, where it will end at 5 pm for security reasons. Campaigning for this phase ended yesterday evening. Elections for the first phase was held on 6th of this month, which witnessed record turnover of about 65 percent. Counting of votes will be taken over on 14th of this nonth.

## BY-ELECTIONS

By-elections for eight assembly constituencies spread over 7 States will also be held tomorrow. These constituencies are Budgam and Nagrota in Jammu and Kashmir, Anta in Rajasthan, Ghatsila in Jharkhand, Jubilee Hills in Telangana, Tarn Taran in Punjab, Dampa in Mizoram and Nuapada in Odisha. Counting of votes will take place on 14th November along with Bihar Assembly Elections.

## PM-BHUTAN VISIT

Prime Minister Narendra Modi will be on a two-day visit to Bhutan beginning tomorrow. During the visit, Mr Modi and King of Bhutan, Jigme Khesar Namgyel Wangchuck will inaugurate the one thousand twenty mega watt Punatsangchhu-II Hydroelectric Project. The project is jointly developed by India and Bhutan. The Prime Minister will attend the celebrations dedicated to the 70th birth anniversary of Fourth King of Bhutan, Jigme Singye Wangchuck and also meet his counterpart Tshering Tobgay. Mr Modi will participate in the Global Peace Prayer Festival and offer prayers to the Holy Relics at Tashichhodzong in Thimphu. The External Affairs Ministry said that the Prime Minister's visit will provide an opportunity for both sides to deliberate on ways to further enhance and strengthen bilateral partnership, and exchange views on regional and wider issues of mutual interest. Prime Minister Narendra Modi has expressed appreciation to the people and leadership of Bhutan for the reverent welcome accorded to the Sacred Relics of Lord Buddha, which reached Thimpu from India. In a social media post, Mr Modi said these relics symbolise the timeless message of peace, compassion and harmony. He added that the teachings of Lord Buddha are a sacred link between India and Bhutan's shared spiritual heritage.

### PRESIDENT---ANGOLA

President Droupadi Murmu is scheduled to address the Angolan Parliamentarians at their National Assembly in Luanda today. President Murmu will also interact with the members of Indian Community in Angola. The Indian

community in Angola numbers around 8000; mainly consisting of business persons, professionals and workers in the establishments of Indian owners. It is estimated that around 200 Indian companies operate in Angola - particularly in retail, hospitality, agriculture, plastics, metal, pharmaceuticals, diamonds & automobile sectors. President Murmu had yesterday held wide ranging discussions with Angolan President João Lourenço. President Murmu is on a visit to Angola and Botswana from 8 to 13 November. Tomorrow, she will be attending the 50th anniversary celebrations of Angola's 39th independence, before proceeding to Botswana for the second leg of this tour. This is the first visit by an Indian Head of State to the two African countries.

**SHIVRAJ - ODIDSHA VISIT**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan will visit Odisha today to participate in key programmes on enhancing farmers' income, ensuring nutritional security, and promoting natural farming practices in the state. Mr Chouhan will attend the inaugural session of the Mandia Dibasa or Millet Day programme as the Chief Guest. He will highlight the Centre's initiatives on this occasion to encourage the production, processing, and consumption of millets across the state and the rest of the country. Agriculture Minister will then visit the Sadar region of Cuttack to conduct field visits and hold direct interactions with farmers. He will also participate in a joint strategic meeting at the ICAR - Central Rice Research Institute on strengthening the implementation of key national agricultural initiatives.

**ASSAM CABINET**

In a major social initiative, the Assam Cabinet has approved the Assam Prohibition of Polygamy Bill, 2025, aimed at outlawing and eliminating the practice of polygamy across the state, except in Sixth Schedule areas. The Bill prohibits any individual from marrying if they already have a living spouse, are not legally separated, or if their earlier marriage has not been dissolved by a decree of divorce. It also provides for compensation to women affected by polygamous marriages, acknowledging the immense hardship such victims often endure.

**IMD**

The India Meteorological Department has forecast Cold wave conditions to prevail over Madhya Pradesh, Chhattisgarh and Jharkhand during the next three

days. Similar weather conditions will persist over East Rajasthan today. Minimum temperature is expected to fall by two to three degrees Celsius over Northeast India during the next two to three days.

**ISSF - ANISH BHANWALA**

In shooting, India's Anish Bhanwala has created history at the ISSF World Championships, by clinching silver in the men's 25-metre rapid fire pistol event at Cairo in Egypt. Anish hit 28 targets in the final holding. The remarkable performance makes Anish the first Indian individual pistol shooter ever to win a World Championships medal at an Olympic event.